
# అల్లరి

ALLARI



## చెప్పుకోండి



- చెట్టుకు కట్టిన ఉట్టి..
  ఎంత దూరం నెడితే
  అంత దగ్గర అవుతుంది?

  **- ఊయల**

- ఎంత ప్రయత్నించినా చేతికి
  చిక్కదు. ముక్కుకు మాత్రమే
  దొరుకుతుంది?

  **- వాసన**

- మూతి వేలెడు. తోక బారెడు?

  **- సూది, దారం**

## మంచిమాట

నిప్పు – అప్పు – పగ..
ఈ మూడూ వాటంతటవ అవే
ఎప్పటికీ తరగవు.
అందుకే నిప్పును ఆర్పేయాలి.
అప్పును తీర్చేయాలి. పగను
సమూలంగా తుంచేయాలి. వీటిని
ఏమాత్రం మిగలనిచ్చినా.. మళ్లీ
వృద్ధి చెందుతూనే ఉంటాయి.

## రంగులేయండి






**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

# బమ్మ రాచ్చసుడు

బెంగాలీ కథ

**ఒక ఊర్లె** ఒక సోమరిపోతు ఉండెటోడు. కులకశ్పి.. సౌరం జేసుడు. కని ఎప్పుడు జూసినా.. తిని కూసునుడు, అద్దంల మొకం జూసుకునుడు తప్ప.. కశ్పి ఎన్నడు జెయ్యకపోతుండె. ఈని కత జూశిజూశి పెండ్లానికి యాట్టకచ్చింది. ఒకనాడు శీపురుకట్ట అందుకొని ఇయ్యారమయ్యార జోపి.. ఇంట్లకెల్లి ఎల్లగొట్టింది. 'పెండ్లాం శేతుల తన్నులవడ్డ బత్కు.. ఓ బత్కేనా! మస్తు పైసలు సంపాయించినంకనే ఇంటి మొకం జూత్త!' అనుకొని అడివిలకెల్లి పక్క దేశానికి నడుసుకుంట వోవట్టిండు. అంతట్లకే రాత్రయ్యింది. ఓ శెట్టు కింద నడుంవాల్శి పండుకున్నడు. ఆ శెట్టు మీద ఒక బమ్మ రాచ్చసుడు ఉన్నడు. ఈన్ని సూడంగనే.. మాపటికి మంచి బువ్వ దొరికిందని మస్తు ఖుషీ అయి, కిందికి దిగచ్చి ఈన్ని లేపిండు. ఎదురుంగ రాచ్చసున్ని సూడంగనే.. ఈని పాణాలు తామ్మన్నయి. కని ఈడు ఇకమతులోడాయె! ఎంటనే.. ''అమ్మయ్య! నూరోనివి దొరికినవు. మా దేశపు రాజు కొడుక్కు పచ్చవాతం అచ్చింది. నూరుగురు రాచ్చసుల గుండెకాయలతోని దిష్టి దియ్యాలె! నీతోని నూరుగురు అయిపేండ్లు!'' అనుకుంట జేబులకెల్లి అద్దం దీశి, రాచ్చసునికి సూయించిండు. అండ్ల ఆని మొకం గనిపియ్యంగనే.. 'నిజంగనే దొరకవట్టుకున్నడు!' అనుకున్నడు బమ్మ రాచ్చసుడు. ''నన్నిడిశి వెట్టు! నీకు బంగారమిత్త. అగ్రాలిత్త!'' అంట కాల్ల బ్యారానికి అచ్చిండు. అన్నట్టే.. కాగుల నిండ బంగారాన్ని మోసుకపోయి ఈళ్ల ఇంట్ల వెట్టిండు. గిదంత పక్క శెట్టు మీదున్న ఇంకో రాచ్చసుడు జూశిండు. 'దోస్తును ఎట్లనన్న ఇడిపించాలె!' అనుకుని.. ఈళ్ల ఇంటి సుట్టు తిరుగవట్టిండు. ఈళ్ల గుడిశెలకు దినాం ఓ పిల్లి దొంగోలె అచ్చి.. పాలు, పెరుగు తాగవట్టింది. ఎట్లనన్న దాని ముక్కు – శెవులు గొయ్యాల్నని సోమరోని పెండ్లాం కిటికి కాడ కత్తి వట్టుకొని నక్కి కూసుంది. గిది దెల్వని రాచ్చసుని దోస్తు.. కిటికిల కెల్లి తల్కాయ లోపల వెట్టిండు. శీకట్ల సూడకుంటనే సర్రున ముక్కు గోశిందామె. లబోదిబో అనుకుంట.. మొత్తుకుంట ఉరికిండు ఆ రాచ్చసుడు. కొన్నొద్దులకు బమ్మ రాచ్చసుడు బతిలాడంగ బతిలాడంగ పాపమనిపిచ్చి.. ''ఇడ్శి వెడుతున్న పో!'' అంట, అద్దాన్ని తిర్లమర్ల జేసి సూపిచ్చిండు సోమరోడు. అద్దం ఎన్క దిక్కు ఏం గనవడక పోయెటాల్లకు.. 'అమ్మయ్య!' అనుకుంట ఉరుకు వుచ్చుకున్నడు బమ్మ రాచ్చసుడు.




... ✍ పత్తిపాక మోహన్


## పద్యం - భావం

**పని తొడవులు వేరు బంగారమొక్కటి**
**పరగ ఘటలు వేరు ప్రాణమొక్కటి**
**అరయ తిండ్లు వేరు ఆకలి యొక్కటి**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** వృత్తి కళాకారుని పనితనంలో రూపొందే ఆభరణాలు ఎన్నో రకాలు. కానీ, వాటికి వాడే మూల వస్తువు బంగారం ఒక్కటే. అలాగే, శరీరాలు వేర్వేరు కానీ, వాటిలో కదిలే ప్రాణం ఒక్కటే. ఆహారాలు అనేకమైనా.. వాటిని కోరే ఆకలి మాత్రం ఒక్కటే!

## తమాషా ప్రశ్నలు

- పశువులు గడ్డి ఎందుకు మేస్తాయి?

  **- నోరుంది కాబట్టి**

- ఎవరైనా సినిమా హీరో కావాలంటే ఎం చేయాలి?

  **- సినిమాల్లో నటించాలి**

## మీకు తెలుసా?

ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా.. రోడ్లన్నీ నలుపు రంగులోనే ఉంటాయి. కానీ, ఎడారి దేశమైన ఖతార్‌లో మాత్రం.. నీలి రంగులో దర్శనమిస్తాయి. అక్కడ నమోదయ్యే అధిక ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి.. ఖతార్ ప్రభుత్వం ఇలా నీలి రంగులో రోడ్లను వేస్తుందట.